నిట్‌లో 'ఫంగల్ బయోటెక్నాలజీ'పై ఆన్‌లైన్ ప్రోగ్రాం

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 5 : నిట్ బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో సెంటర్ ఫర్ ట్రైనింగ్ అండ్ లెర్నింగ్‌తో కలిసి ఈ నెల 9 వరకు నిర్వహించే 'ఫంగల్ బయోటెక్నాలజీ : ఎమర్జింగ్ ట్రెండ్స్ అండ్ అప్లికేషన్స్'పై ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం సోమవారం ప్రారంభమైంది. కార్యక్రమంలో ప్రముఖ శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు, దేశవ్యాప్తంగా విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు పాల్గొన్నారు. ప్రొఫెసర్ నారాయణ్ ఎస్ పునేకర్ (విజిటింగ్ ప్రొఫెసర్ డీన్ ఆఫ్ అకడమిక్స్, ఐఐటి ధార్వాడ్) సెషన్‌కు ముఖ్యఅతిథిగా అధ్యక్షత వహించి కీలక ఉపన్యాసం ఇచ్చారు. బయోటెక్నాలజీ విభాగాధిపతి రామరాజు, ట్రైనింగ్ అండ్ లెర్నింగ్ హెడ్ సెంటర్ ప్రొఫెసర్ టీ కిశోర్‌కుమార్, డాక్టర్ ఆశీష్, ఏ ప్రభు, డాక్టర్ ప్రియ పాల్గొన్నారు.

9న జూనియర్ కాలేజీల్లో జాబ్ మేళా

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 5 : హనుమకొండ, వరంగల్ ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఈ నెల 9న హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ సహకారంతో కలెక్టర్ ఆధ్వర్యంలో జాబ్‌మేళాలు నిర్వహించనున్నట్లు డీఐఈవోలు మాధవరావు, గోపాల్ తెలిపారు. 2023-24లో 75 శాతం ఉత్తీర్ణతతో ఇంటర్ పూర్తిచేసిన వారు అర్హులని, జాబ్‌లో సెలెక్ట్ అయిన వారికి జీతంతో పాటు డిగ్రీ కోర్సులు కూడా చేయవచ్చని తెలిపారు. వివరాలకు 7569177071 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

పరకాలలో ర్యాలీ తీస్తున్న దళితబంధు లబ్ధిదారులు

దళితబంధు నిధులను ఖాతాల్లో జమ చేయాలి

పరకాల, ఆగస్టు 5: దళితబంధు నిధులను లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో వెంటనే జమ చేయాలని దళితబంధు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోగిల మహేశ్ కోరారు. పరకాలలో లబ్ధిదారులు ర్యాలీ నిర్వహించి, స్వర్ణ గార్డెన్స్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల జీవితాల్లో వెలుగులు నింపేలా గత బీఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి ఏకు కార్తీక్, మడిగొండ రమేశ్, బోనగిరి శ్రీనివాస్, తీటి బాలనర్సు, ఎలుక దేవయ్య, చిలుముల దేవదాసు, బుల్లబ్బాయి, బెజ్జెంకి కిష్టయ్య, పొత్తూరి అంజయ్య, దామెర శంకర్, నిషాని కిరణ్, బెజ్జెంకి శంకర్, మాతాంగి శేఖర్, జంగపెల్లి పోచయ్య, మహేశ్ పాల్గొన్నారు.

ఎస్సీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

కాజీపేట : ఎన్నికల సమయంలో ఎస్సీ డిక్లరేషన్‌లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు దళితులకు నిధులను వెంటనే విడుదల చేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో ఎలాంటి నిధులు కేటాయించక పోవడాన్ని నిరసిస్తూ కాజీపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట గడ్డం మహేందర్ ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన చేసి, డీటీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ ఎస్సీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నదని ఆరోపించారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు బన్న ప్రభాకర్, మాజీ కార్పొరేటర్ నార్లగిరి రామలింగం, చాంద్‌పాషా, కోవెల జీవన్ ప్రకాశ్, 45వ డివిజన్ అధ్యక్షుడు చెన్నబోయిన శివకుమార్, కాయిత రాజ్‌కుమార్, శ్రావణ్ కుమార్, ప్రశాంత్, కాసి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

'శ్రామిక రాజ్యస్థాపనే లక్ష్యం'

మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

కాజీపేట, ఆగస్టు 5 : దేశంలో ఒక శాతం ఉన్న అపర కుబేరులు 99 శాతం ఉన్న శ్రామిక ప్రజానీకం సంపదను కొల్లగొడుతున్నారని, సమాజంలోని దోపిడీని పారదోలి శ్రామికవర్గ రాజ్యాన్ని స్థాపించడమే తమ లక్ష్యమని సీపీఎం రాష్ట్ర నాయకుడు మిర్యం వెంకటేశ్వర్లు అన్నారు. కాజీపేట పీఎఫ్ కార్యాలయ సమీపంలోని ఫంక్షన్ హాల్‌లో జిల్లా స్థాయి పార్టీ శిక్షణ తరగతులు సోమవారం కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం చుక్కయ్య అధ్యక్షతన ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. దేశంలో దోపిడీ లేని సమాజాన్ని స్థాపించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు బొట్ల చక్రపాణి, సారంపెల్లి వాసుదేవరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రాములు, వెంకట్, తిరుపతి, దీప, రాగుల రమేశ్, లింగన్న, ఓరుగంటి సాంబయ్య, జంపాల రమేశ్, విమల, మదన్ చారి, ఉపేందర్, ఎండీ అలీ, తొట్టె మల్లేశం పాల్గొన్నారు.

పత్తిపాకలో నగర సంకీర్తన

శాయంపేట, ఆగస్టు 5 : మండలంలోని పత్తిపాకలో రామాంజనేయ భజన మండలి ఆధ్వర్యం లో శ్రావణమాసం సందర్భంగా సోమవారం నగర సంకీర్తన నిర్వహించారు. నెల రోజుల పాటు వాడవాడలా భక్తి గీతాలు ఆలపిస్తూ నగర సంకీర్తనలు నిర్వహిస్తామని శ్రీరామదాసు భజన మం డలి జిల్లా అధ్యక్షుడు మాందాడి రాజు తెలిపారు. మండల కార్యదర్శి సదానందం గౌడ్, మాచర్ల వెంకటేశ్, సదానందం, కునురు రాజు, తడక రవి, నాతాబాజీ శ్రీధర్, గజ్జి మహేందర్, వైద్యుల ప్రభాకర్‌రెడ్డి, వైద్యుల రాంరెడ్డి, తుడుం కుమారస్వామి, పింగళి సాంబరెడ్డి, ఏ మల్లయ్య, ఎన్ శంకర్, రమేశ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325783

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

22 మందికి జరిమానా

సుబేదారి, ఆగస్టు 5 : హనుమకొండ పోలీసు స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 22 మందికి రూ.31,800 జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ షుకూర్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన ఏడుగురికి రూ.6వేలు జరిమానా విధించినట్లు పేర్కొన్నారు.

బిడ్డకు ముర్రు పాలను పట్టించాలి

పరకాల, ఆగస్టు 5: పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రు పాలు పట్టించాలని 13వ వార్డు కౌన్సిలర్ శనిగరపు రజిని అన్నారు. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని వార్డు పరిధిలో సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

నేటి నుంచి దీక్షలు

కాజీపేట, ఆగస్టు 5: కాజీపేటలోని శ్వేతార్క మూల గణపతి దేవాలయంలో మంగళవారం నుంచి గణపతి (42 రోజుల) మండల దీక్షలు ప్రారంభం కానున్నట్లు ఆయన నిర్వాహకులు అయినవోలు రాధాకృష్ణ శర్మ, సాయి కృష్ణ శర్మ తెలిపారు. ఈ మేరకు దీక్షలు తీసుకునే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అలాగే, అర్ధ మండలం, షోడష దీక్ష, ఏకాదశి దీక్షలు తీసుకునే భక్తులు ఆలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు. గణేశ్ ముడి, దీక్ష విరమణ సెప్టెంబర్ 17న ఉంటుందని వివరించారు.

వరంగల్ : జెండా ఊపి స్వచ్ఛదనం-పచ్చదనం ర్యాలీని ప్రారంభిస్తున్న మంత్రి, మేయర్

ఐనవోలు: మొక్క నాటుతున్న ఎమ్మెల్యే నాగరాజు, కలెక్టర్ పావీణ్య

ఊరూరా 'స్వచ్ఛదనం-పచ్చదనం'

- గ్రేటర్‌లో ర్యాలీ ప్రారంభించిన మంత్రి సురేఖ
- కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, ఆగస్టు 5 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని సోమవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ఊరూరా మొక్కలు నాటి, ర్యాలీలు నిర్వహించారు. గ్రేటర్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. మహిళా సంఘాల సభ్యులు, అధికారులు, సిబ్బందితో నిర్వహించిన ర్యాలీకి ఆమె జెండా ఊపారు. బల్దియా కార్యాలయం నుంచి భద్రకాళీ అర్చ్ గేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఎంజీఎం సెంటర్‌లో మంత్రి సురేఖ, మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ శాఖ కార్యదర్శి దాన కిశోర్ రోడ్లు ఊడ్చారు. అనంతరం బల్దియా ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజలంతా స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 9న నిర్వహించే వనమహోత్సవంలో విద్యార్థులతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో కలెక్టర్లు ప్రావీణ్య, సత్య శారద, కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే, కార్పొరేటర్ దేవర కొండ విజయలక్ష్మి, ఇన్‌చార్జీ అదనపు కమిషనర్ కృష్ణారెడ్డి, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్, సిటీ ప్లానర్ శైలజ, ఎస్

న్యూశాయంపేట : భట్టుపల్లిలో విద్యార్థులతో కలిసి మొక్క నాటుతున్న ఎంపీ కడియం కావ్య

ఈలు ప్రవీణ్‌చంద్ర, హెచ్‌వో రమేశ్, బయాలజిస్ట్ మాధవరెడ్డి, శంకర్‌లింగం, టీపీఆర్‌వో కోలా రాజేశ్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు. అలాగే, ఐనవోలు మండలం పంథిని గ్రామంలో జరిగిన కార్యక్రమంలో హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ నుంచి పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచ విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో డీపీవో రమాకాంత్, డీఎల్పీవో గంగాభవాని, ఎంపీడీవో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అలాగే, గ్రేటర్ 65వ డివిజన్ పరిధిలోని దేవన్నపేటలోని పశు వైద్యశాల, ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఎమ్మెల్యే నాగరాజు మొక్కలు నాటారు. కార్పొరేటర్ గుగులోత్ విద్యారాణీరాజునాయక్, స్పెషల్ ఆఫీసర్ దయాకర్, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాజీపేట 47, 48, 61. 62 డివిజన్లలో కార్యక్రమ స్పెషల్ అధికారులు నవీన్ (టౌన్ ప్లానింగ్ అధికారి), సంపత్, రాజు నాయక్, డివిజనల్ స్పెషల్ అధికారి ఆర్ ఐ సురేశ్ ఆధ్వర్యలో ర్యాలీలు నిర్వహించారు. అలాగే, మండలంలోని మల్లారెడ్డిపల్లిలో జడ్పీసీఈవో విద్యాలత, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీను స్థానిక పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి ర్యాలీ నిర్వహించారు. పరకాల పట్టణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనితారామకృష్ణ ఆధ్వర్యంలో కౌన్సిలర్లు ర్యాలీ నిర్వహించారు. ఆత్మకూరులో మండల ప్రత్యేక అధికారి రాజేందర్, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి, పంచాయితీ కార్యదర్శి శ్వేత ర్యాలీ నిర్వహించారు. శాయంపేటలో తహసీల్దార్ సుభాషిణి, కొప్పుల, గూడెంలో ఎంపీడీవో ఫణిచంద్ర, కొన్ని గ్రామాల్లో ఎంపీవో రంజిత్‌కుమార్, ఇతర అధికారులు కార్యక్రమాన్ని ప్రారంభించి ర్యాలీలు నిర్వహించారు. ఎల్కతుర్తిలో జరిగిన కార్యక్రమంలో జడ్పీ సీఈవో విద్యుల్లత, ప్రత్యేకాధికారి నాగేశ్వర్‌రావు ర్యాలీలో పాల్గొన్నారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. దామెర మండల కేంద్రంతోపాటు ఓగులాపురం, ఊరుగొండ, కోగిల్వాయి, పులుకుర్తి గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. పరకాల డివిజనల్ పంచాయతీ అధికారి షరీఫొద్దీన్, మండల ప్రత్యేక అధికారి బాలరాజు పాల్గొన్నారు. కమలాపూర్ మండల కేంద్రంతోపాటు ఉప్పల్, శంభునిపల్లి, గూడూరు గ్రామాల్లో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామాలో జరిగిన కార్యక్రమంలో డీఆర్‌డీవో నాగపద్మజ పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

దాడి ఘటనలో పలువురిపై కేసు

మడికొండ, ఆగస్టు 5 : దాడి ఘటనలో పలువురిపై మడికొండ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఇన్‌స్పెక్టర్ ప్రతాప్ కథనం ప్రకారం.. ధర్మసాగర్ మండలం సాయిపేట గ్రామానికి చెందిన చేపూరి శ్రీధర్ మొదటి భార్య అనూష గర్భవతి కావడంతో మూడు నెలల కిత్రం కాజీపేట మండలం రాంపేటలోని తన పుట్టింటికి పంపించాడు. ఆదివారం దవాఖానకు తీసుకెళ్లేందుకు భార్య వద్దకు వచ్చాడు. అయితే, కరీంనగర్ జిల్లా కేశవపట్నం మండలం ఆముదాలపల్లి గ్రామానికి చెందిన అతడి రెండో భార్య మెడుదల అమిత, ఆమె తండ్రి రాజయ్య, హనుమకొండకు చెందిన మరో వ్యక్తి పులినేని పోచమల్లు శ్రీధర్ అక్కడికి చేరుకుని అనూషతో గొడవ పడ్డారు. ఈ ఘటనలో శ్రీధర్‌పై కర్రలతో దాడి చేయగా, అనూష కడుపుపై అమిత బలంగా కొట్టింది. స్థానికుల సమాచారంతో పోలీసులు చేరుకుని అనూషను దవాఖానకు తరలించారు. వైద్యులు బిడ్డను బయటికి తీసి మృతిచెందిందని ధ్రువీకరించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు అమిత, రాజయ్య, పోచమల్లుపై కేసు నమోదు చేశారు.

ప్రాణహాని ఉందని ఫిర్యాదు

మడికొండ, ఆగస్టు 5: టేకులగూడెం గ్రామానికి చెందిన మాతంగి దీప డైరీ ఫామ్‌కు అదే గ్రామానికి చెందిన మాచర్ల మహేశ్‌చంద్ర వచ్చి, ఆమె భర్త మహిపాల్‌ను చంపుతానని భయభ్రాంతులకు గురి చేసి మానసికంగా, శారీరకంగా హింసిస్తున్నాడని ఆమె మడికొండ పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేసింది. అతడి బెదిరింపులకు ప్రాణభయంతో బంధువుల ఇళ్లల్లో ఉంటున్నామని, అతని నుంచి తన కుటుంబాన్ని కాపాడి రక్షణ కల్పించాలని కోరగా, కేసు నమోదు చేసుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ ప్రతాప్ తెలిపారు.

దాడి కేసులో ఒకరి అరెస్టు

ఆత్మకూరు, ఆగస్టు 5 : మండలంలోని పెంచికలపేట గ్రామానికి చెందిన సందీప్‌పై ఇటీవల దాడి చేసి గాయపర్చిన ముదిగిరి రాజును సోమవారం అరెస్ట్ చేసి, రిమాండ్‌కు పంపినట్లు సీఐ సంతోశ్‌కుమార్ తెలిపారు. ఇంటి పక్కన స్థలం విషయంలో సందీప్‌కు రాజుకు ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో సందీప్‌కు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో రాజును అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు సీ తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్, సిబ్బంది పాల్గొన్నారు.

కళాశాల గుర్తింపు రద్దు చేయాలి

వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్

హనుమకొండ, ఆగస్టు 5 : అవినాష్ కళాశాల (భద్రుక డిగ్రీ కళాశాల)గుర్తింపు రద్దుచేసి, యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం బాలసముద్రంలోని కళాశాల ఎదుట నిరసన తెలిపారు. తప్పుడు పేరుతో కళాశాల నడుపుతున్నా అధికారులు పట్టించుకోలేదని మండిపడ్డారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, యూఎస్ఎఫ్ఐ నాయకులు ఉట్కూరు ప్రణీత్‌గౌడ్, రాచకొండ రంజిత్, మాలోత్ రాజేశ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సొంత భవనంలోనే పీఎస్‌ను ఏర్పాటు చేయాలి

పరకాల, ఆగస్టు 5: నడికూడలో సొంత భవనంలోనే పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవవర్గ సభ్యుడు పెసరు విజయ్‌చందర్ రెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలంటూ బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని నాలుగు గ్రామాలు దామెర స్టేషన్ పరిధిలో ఉన్నాయని, వాటిని తిరిగి నడికూడ పీఎస్‌లో కలిపేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గుజ్జ సత్యనారాయణ, కాచం గురుప్రసాద్, నియోజకవర్గ ఇన్‌చార్జి కాళీప్రసాద్‌రావు, మేకల రాజవీరు, దేవునూరి మేఘనాథ్, గోగుల రాజిరెడ్డి, మార్త రాజభద్రయ్య, ముల్క ప్రసాద్, మార్త భిక్షపతి, గోనెల కోటేశ్వర్ పాల్గొన్నారు.

నేటి నుంచి వీరభద్రస్వామి నక్షత్ర దీక్షలు

భీమదేవరపల్లి, ఆగస్టు 5 : కొత్తకొండ వీరభద్రస్వామి దేవస్థానంలో మంగళవారం నుంచి స్వామి వారి నక్షత్ర దీక్షలు ప్రారంభంకానున్నాయి. 27 రోజుల పాటు ఈ దీక్షలు కొనసాగుతాయి. 20 ఏళ్లు ఈ నక్షత్ర మాలాధారణ దీక్షలు ఆలయంలో కొనసాగుతున్నట్లు గురుస్వామి మొగిళిపాలెం రాంబాబు తెలిపారు. రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై మొదటిసారిగా స్వామి వారి దీక్ష తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఆలయంలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఈవో కిషన్ రావు తెలిపారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

'విద్యార్థుల సమస్యలు పట్టించుకోని సర్కారు'

హనుమకొండ, ఆగస్టు 5: విద్యా సంస్థల అభివృద్ధికి, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని పీడీఎస్‌యూ జాతీయ నాయకుడు ఎస్ నాగేశ్వర రావు అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అంతకు ముందు ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోకపోతే ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అనంతరం అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బీ నరసింహారావు, నాయకులు వంశీ, పృథ్వీ, అఖిల్, అజారుద్దీన్, చరణ్, నిఖిల్, శ్రీదత్త, సందేశ్, సిద్ధార్థ, అజయ్, రవి కుమార్, యువ, రాహుల్, గణేశ్, ఐజాక్, యాకూబ్, రాజ్‌కుమార్, అబ్దుల్ రహమాన్, మహేశ్, సుశాంత్ పాల్గొన్నారు.

రోడ్డుపై ఎండిన చెట్టు తొలగింపు

'నమస్తే' కథనానికి స్పందన

చెట్టును తొలగించిన గ్రామ పంచాయతీ సిబ్బంది

శాయంపేట, ఆగస్టు 5 : మండలంలోని అప్పయ్యపల్లి పల్లెప్రకృతి వనం ముందు రోడ్డుపై ఎండిపోయి ప్రమాదకరంగా మారిన చెట్టును అధికారులు ఎట్టకేలకు తొలగించారు. ప్రగతిసింగారం నుంచి కటాక్షపూర్ ప్రధాన రోడ్డుపై నిత్యం వందలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. అయితే అప్పయ్యపల్లి ప్రకృతి వనం సమీపంలో రోడ్డుపై భారీ వృక్షం ఎండిపోయి, కొమ్మలు విరిగి పడుతున్నాయి. అయినా ఎవరు పట్టించుకోకపోవడంతో ఈనెల 4న 'ప్రమాదకరంగా ఎం డిన చెట్టు' శీర్షికన నమస్తే తెలంగాణలో కథనం ప్రచురితమైంది. దీనికి ఎంపీడీవో ఫణిచంద్ర స్పందించారు. అప్పయ్యపల్లి కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లి ఎండిన చెట్లు తొలగించాలని ఆదేశించారు. దీంతో సిబ్బంది ఎండిపోయిన చెట్టు కొమ్మలు, చెట్లను పూర్తిగా తొలగించగా, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. కాగా, సమస్యను వెలుగులోకి తెచ్చిన 'నమస్తే తెలంగాణ'ను ఎంపీడీవో అభినందించారు.

నేడు, రేపు కోమటిపల్లి-2టీ రైల్వే గేట్ మూసివేత

ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలి

కాజీపేట, ఆగస్టు 5 : కాజీపేట-హసన్‌పర్తి రోడ్డు రైల్వే స్టేషన్ల మధ్యలోని కోమటిపల్లి లెవల్ క్రాసింగ్-2టీ రైల్వే గేట్‌ను మంగళ, బుధవారాల్లో మూసివేయనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. రైల్వే గేట్‌లో అభివృద్ధి పనుల కారణంగా కోమటిపల్లి, దేవన్నపేట గ్రామాలకు రాకపోకలు సాగించే వారు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని సూచించారు.

ముగిసిన జాతీయ స్థాయి కరాటే పోటీలు

వరంగల్, ఆగస్టు 5 : 9వ జాతీయ స్థాయి కరాటే పోటీలు ముగిశాయి. రెండు రోజుల పాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులు కరాటేలో ప్రతిభ కనబర్చి పతకాలు సాధించారు. అండర్-12 కేటగిరి కటాస్‌లో వనపర్తి హేమాన్విక బంగారు, పీ ఆదిత్య రజత పతకాలను సాధించారు. కుమిటేలో పీ యశ్వంత్, అనపురం హాసిని బంగారు, మిథున కాంస్య పతకం, కటాస్‌లో గండి మణిదీన్, నానుబోతు కీర్తి బంగారు పతకాలు సాధించారు. కాగా, కోచ్ భరత్ 18 ఏళ్ల విభాగంలో కుమిటేలో బంగారు పతకం సాధించి, గ్రాండ్ చాంపియన్ షిప్‌లో రన్నరప్‌గా నిలిచారు.

వేయిస్తంభాల గుడిలో శ్రావణ మాసోత్సవాలు ప్రారంభం

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎంపీ కావ్య, సీపీ

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 5: చారిత్రక వేయిస్తంభాల రుద్రేశ్వరస్వామి ఆలయంలో శ్రావణమాసోత్సవాలు ఉదయం ఘనంగా ప్రారంభమయ్యాయి. వరంగల్ ఎంపీ కడియం కావ్య, సీపీ అంబర్ కిశోర్ ఝా జ్యోతిప్రజ్వలన చేసి, కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రుద్రేశ్వరస్వామికి 200 మంది దంపతులతో సామూహిక రుద్రాభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం 51 కిలోల పెరుగన్నంతో మహాన్న పూజ నిర్వహించినట్లు ప్రధానార్చకుడు గంగు ఉపేంద్ర శర్మ తెలిపారు. ఆలయ ప్రాంగణంలోని మహారుద్ర హోమం నిర్వహించారు. మామిడాల గణపతి దంపతులతో అన్నదానం చేశారు. సాయంత్రం భజన కార్యక్రమాలు నిర్వహించారు. కాగా, జిల్లా పురావస్తుశాఖ అధికారి ఎం మల్లేశంతో కలిసి ఎంపీ, సీపీ సమీక్షించారు. ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయిస్తానని, సమగ్ర రిపోర్టు అందించాలని కడియం కావ్య అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ సెక్రటరీ తోట పవన్, బీఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేశ్‌రెడ్డి, హనుమకొండ సీఐ సతీశ్, అర్చకులు మణికంఠశర్మ, సందీప్‌శర్మ, ప్రణవ్ పాల్గొన్నారు.

ఐటీఐలో మూడో దఫా అడ్మిషన్లు

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 5 : ప్రభుత్వ, ప్రైవేటు ఇటీఐల్లో మూడో దఫా అడ్మిషన్ల కోసం ఈనెల 12లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని వరంగల్ ప్రభుత్వ ఐటీఐ కన్వీనర్, ప్రిన్సిపాల్ ఎం చందర్ తెలిపారు. మొదటి, రెండో దఫాలో దరఖాస్తు చేసుకున్నవారు కేవలం ఆప్షన్స్ సమర్పిస్తే సరిపోతుందని పేర్కొన్నారు. వివరాలకు https://iti.telangana.gov.in వెబ్‌సైట్‌లో సంప్రదించాలని సూచించారు.

కేయూలో ఇంజినీరింగ్ కోర్సు వర్క్‌షురూ

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 5: విశ్వవిద్యాలయ ఇంజినీరింగ్ కాలేజీ కో-ఎడ్యుకేషన్‌లో ఇంజినీరింగ్ పరిశోధక విద్యార్థులు కోర్స్ వర్క్ ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా రిజిస్ట్రార్ పీ మల్లారెడ్డి పాల్గొని పవర్ పాయింట్ ప్రెజంటేషన్ చేశారు. డీన్ ఎం సదానందం కోర్సు వర్